# గుత్తావారిపాలెంలో ఉచిత వైద్యశిబిరం

**పెదపులివర్రు(భట్టిప్రోలు) న్యూస్‌టుడే:** మండలంలోని పెదపులివర్రు పంచాయతీలోని గుత్తావారిపాలెంలో ఆదివారం పరివర్తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్లోకేటర్ టెలీ మెడిసిన్ సెంటర్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విజయవాడకు చెందిన ప్రముఖ వైద్యులు కె. శివరామకృష్ణ 100 మందికి పైగా వైద్యపరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండవ హర్షవర్ధన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందించాలన్నదే లక్ష్యమన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే తలంపుతో తక్కువ ఖర్చులకే వైద్యం అందిస్తున్నామన్నారు. ఈసీజీ తీయించుకోవాలంటే బయట రూ.100 చెల్లించాల్సి ఉంటుందని, తమ టెలిమెడిసిన్ కేంద్రంలో రూ.30కే వైద్యంతో పాటు, ఈసీజీ, బీసీ, మధుమేహం చికిత్సలు చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అరుణ్‌కార్తీక్, సిబ్బంది వి.నాగరాజు, ఏసుదాయమ్మ, సరిత, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



**వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు శివరామకృష్ణ**